(తెలుగు అనువాదము)

**సూచనలు**: అభ్యర్థి 15 ప్రశ్నలకు సమాధానము వ్రాయాలి. ఒక్కొక్క విభాగం నుండి 5 ప్రశ్నలు వ్రాయాలి.

ప్రతి ప్రశ్నకు 10 మార్కులు.

---

**భాగము I**

1. (ఎ) జీతీయాదాయానికి మానవ అభివృద్ధి సూచిక ప్రత్యమ్నాయమని నీవు భావింతువా? మీ జావాబును నిరూపించండి (సమర్థించండి). తెలుపుము

**లేదా**

(బి) స్వాతంత్ర్యం తర్వాతి కాలంలో భారత దేశంలో ఆదాయం మరియు కార్మికులకు సంబంధించి ప్రధాన రంగాలలో వచ్చిన మార్పులను వివరించండి.

2. (ఎ) పదవ పంచవర్ష ప్రణాళికను విమర్శనాత్మకంగా పరిశీలించండి.

**లేదా**

(బి) భారత దేశంలో ఆర్థిక సంస్కరణల తర్వాతి కాలంలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యానికి ఉన్న అవకాశాల్ని వివరించండి.

3. (ఎ) జాతీయ నమూనా పర్వే సంస్థ (NSSO) ఉద్యోగిత/నిరుద్యోగిత గురించి వాడిన భావనలను వివరించండి.

**లేదా**

(బి) భారత ప్రభుత్వం అమలు పరిచిన దారిద్ర్య నిర్మూలనా పథకాలను చర్చించండి.

4. (ఎ) భారత బ్యాంకింగ్ వ్యవస్థ గురించి వ్రాయండి

**లేదా**

(బి) ద్రవ్య నియంత్రణలో రిజర్వ్ బ్యాంక్ (RBI) యొక్క పాత్రను విమర్శనాత్మకంగా వివరించండి.

5. (ఎ) భారత దేశంలాంటి సమాఖ్య (ఫెడరల్ కంట్రీ) దేశము ఆర్థిక సంఘం పాత్రను వివరించండి.

**లేదా**

(బి) భారత దేశంలో 1991 నుండి ప్రవేశపెట్టబడిన పన్నుల సంస్కరణల గురించి తెలుపండి.

## భాగము II

6. (ఎ) తెలగాణాలో స్వాతంత్ర్యం నాటికి అమలులో ఉన్న భూస్వామ్య పద్ధతుల గురించి చర్చించండి.

**లేదా**

(బి) ఆంధ్ర ప్రదేశ్‌లో కౌలుదారులకు భూసంస్కరణలు తగినంత రక్షణ కల్పించాయని నీవు భావింతువా? తెలుపుము.

7. (ఎ) ఆంధ్ర ప్రదేశ్ పేదరికం స్థాయిలో వచ్చిన ప్రముఖ మార్పుల్ని పేర్కొనండి.

**లేదా**

(బి) ఆంధ్ర ప్రదేశ్ ఆర్థికరంగం ఇంకా వ్యవసాయ ప్రధానమైనదని భావిస్తావా? మీ జవాబును సమర్ధించండి.

8. (ఎ) ఆంధ్ర ప్రదేశ్‌లో జనసాంఖ్యక లక్షణాలను మరియు దానిలో కలిగిన మార్పులను వివరించండి.

**లేదా**

(బి) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం స్త్రీసాధికారల కోసం చేపట్టిన చర్యల గురించి వ్రాయండి.

9. (ఎ) ఆంధ్ర ప్రదేశ్ ఆర్థికాభివృద్ధిలో ప్రపంచ బ్యాంకు అప్పు యొక్క పాత్రను విమర్వనాత్మకంగా పరిశీలించండి.

**లేదా**

(బి) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యొక్క వివిధ రాబడి మార్గాలను వివరించండి.

10. (ఎ) పదకొండవ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ద్వారా పబ్లిక్ రంగం తగినన్ని నిధులను పొందుతున్నదని నీవు భావింతువా? తెలుపుము.

**లేదా**

(బి) ఆంధ్ర ప్రదేశ్‌లో పది మరియు పదకొండవ పంచవర్ష ప్రణాళికలో వనరుల కేటాయింపుల గురించి విమర్శనాత్మకంగా చర్చించండి.

## భాగము III

11. (ఎ) ఆంధ్ర ప్రదేశ్‌లో పారిశ్రామిక రంగ పనితీరును విశ్లేషించండి.

**లేదా**

(బి) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి చేపట్టిన చర్యల గురించి వ్రాయండి. అవి ఆశించిన ఫలితాలను చేకూర్చినాయా? వివరించండి.

12. (ఎ) భారత ప్రభుత్వం మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాల ధాన్య సేకరణ ధర విధానం గురించి విమర్శనాత్మకంగా వివరించండి.

**లేదా**

(బి) ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థ ముఖ్య లక్షణాలను వివరించండి.

13. (ఎ) ఆంధ్ర ప్రదేశ్‌లో జిల్లాల మధ్య మరియు ప్రాంతాల మధ్య వ్యత్యాసాలకు గల కారణాలను వివరించండి.

**లేదా**

(బి) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుతం విద్య మరియు ఆరోగ్యం రంగాల అభివృద్ధికి చేపట్టిన చర్యలను చర్చించండి.

14. (ఎ) ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ ప్రాంతాలలో సంస్థాగత మరియు సంస్థేతర పరపతి మిశ్రణం గురించి చర్చించండి.

**లేదా**

(బి) ఆంధ్ర ప్రదేశ్‌లో గ్రామీణ పరపతి అవసరాలను తీర్చడంలో సూక్ష్మ ఋణ సంస్థల పాత్రను వివరించండి.

15. (ఎ) ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధిలో రవాణా మరియు కమ్యూనికేషన్ల ప్రాముఖ్యతను వివరించండి.

**లేదా**

(బి) ఆంధ్ర ప్రదేశ్‌లో సమాచార సాంకేత రంగం (IT industry)వృద్ధి గురించి వ్రాయండి.